నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతం
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
బుధవారం,5 మార్చి 2025
8 పేజీలు

## ఎమ్మెల్సీగా గెలిచిన
# రాజశేఖరం రాజకీయ నేపథ్యం



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగాభారీ మెజారిటీతో గెలు పొందిన పేరాబత్తులరాజశేఖరం స్వగ్రామం అంబేద్కర్ కోనసీమజిల్లాలోనిజి.వేమవరం. తొలుత ఆయన కాంగ్రెస్ ఎంపీటీసీగా పనిచేశారు. అనంతరం టీడీపీ నుంచి ఎంపీపీ, జడ్పీటీసీగా బాధ్యతలు నిర్వహించి అటు ప్రజల, ఇటు టిడిపి అగ్రనేతల మన్ననలు పొందారు.ఆక్వా వ్యాపారం చేసే రాజశేఖరం ప్రస్తుతం కాకినాడలో నివాసం ఉంటు న్నారు. బి.కామ్ పూర్తిచేసిన ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేయాల నుకున్న రాజశేఖరా నికి ఇప్పుడు ఎమ్మెల్సీ పదవి వరించింది. ఆయన ఘన విజయం పట్ల ఉభయ గోదావరి జిల్లాలోని కూటమి నేతలు హర్షం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలో కూటమి అభ్యర్థి
# 'రాజశేఖరం' ఘన విజయం









### 'పేరాబత్తుల'కు ధృవపత్రం అందచేసిన జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి

**ఏలూరు,సూర్యబ్యూరో :** తూర్పు,పశ్చిమగోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం అవసరమైన కోటాకు మించి ఓట్లు సాధించి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. సోమ, మంగళ వారాల్లో స్థానిక సర్.సిఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఈఎన్నిక ఓట్లలెక్కింపు ప్రక్రియ ఎన్నికల పరిశీలకులు శ్రీధర్, రిటర్నింగ్ అధికారి,ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి, జిల్లా ఎస్పీ కె.పి.ఎస్.కిషోర్ అభ్యర్థులువారి ఏజెంట్ల సమక్షంలో నిర్వహించారు.28 టేబుళ్లపై సోమవారం ఉదయం 8.00 గంటలకు ప్రారంభించిన ఓట్లలెక్కింపు ప్రక్రియమంగళవారం మధ్యాహ్నం 1.30 గంటకు పూర్తయింది. ఈఎన్నికల్లో మొత్తం పోలైన 2,18,997 ఓట్ల లెక్కింపులో 19,789 చెల్లని ఓట్లు పోను మిగిలిన 1,99,208 వ్యాలీడ్ ఓట్లలో పేరాబత్తుల రాజశేఖరంకు 1,24,702 ఓట్లు లభించాయి. ఈ ఎన్నికల్లో పోటీచేసిన పిడిఎఫ్ అభ్యర్థి దిడ్ల వీర రాఘవులుకు 47,241 ఓట్లు, జి.వి.సుందర్‌కు 16,1839 ఓట్లు లభించాయి.మొత్తం8 రౌండ్లలో 1,24,702 ఓట్లతో పేరాబత్తుల రాజశేఖరం సాధించారు. పేరాబత్తుల రాజశేఖరం డిటైల్ తొలి కౌంటింగ్‌లోనే 1,24,702 ఓట్లు లభించడంతో ఎన్నికల కమీషన్ ఆమోదంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకు ధృవపత్రాన్ని అందజేశారు.కౌంటింగ్ ప్రక్రియసజావుగా ప్రశాంత వాతావరణంలో సాగేందుకు అడిషనల్ ఎస్పీ ఎన్.సూర్య చంద్రరావు,డిఎస్పీశ్రావణకుమార్ సమర్థవంతంగా భద్రతఏర్పాట్లను పర్యవేక్షించారు. తెలుగుదేశంపార్టీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకు మొదటి రౌండులో 16,520,రెండవరౌండులో 16,212,3వ రౌండ్‌లో 16,191, 4వ రౌండ్‌లో 15,482, 5వరౌండ్‌లో 15,632,6వ రౌండ్‌లో 16,254, ఏడవ రౌండ్‌లో 16,040,8వ రౌండ్‌లో 12,371,మొత్తం 1,24,702 ఓట్లు లభించాయి. పిడిఎఫ్ అభ్యర్థి దిడ్ల వీర రాఘవులుకు మొదటి రౌండులో 5,815,రెండవ రౌండులో 5,421,3వ రౌండ్‌లో 5,570,4వ రౌండ్‌లో 6,446, 5వరౌండ్‌లో 6,413, 6వ రౌండ్‌లో 5,949,ఏడవ రౌండ్‌లో 5,654, 8వ రౌండ్‌లో5,973మొత్తం 47,241 ఓట్లు లభించాయి.జి.వి.సుందర్‌కు మొదటిరౌండులో 1,968, రెండవ రౌండులో 2,238,3వ రౌండ్‌లో 2,119,

తరువాయి 2లో..

## ఫలించిన మంత్రి
# రామానాయుడు కృషి

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు కృషి ఫలించింది.పార్టీఅధినేత,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్పగించినబాధ్యతను మరోసారి సమర్థవంతంగా నిర్వహించి తన ప్రతిష్టను మరింత పెంచుకున్నారు.ఉభయగోదావరి జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ కూటమీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయం సాధించారు. ఎన్నికల్లో కూటమి అభ్యర్థి రాజశేఖర్ గెలుపు బాధ్యతను మంత్రి రామానాయుడుకు చంద్రబాబు

తరువాయి 2లో..

## పోలవరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి ఓసికి దక్కుతుందా?

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పోలవరం నియోజకవర్గం లోని పోలవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి ఎస్టీ సామాజిక వర్గానికి రిజర్వు అయిన సంగతి విధితమే. అయితే ఆరిజర్వేషన్ మార్చాలంటూ కొంతమంది నాయకులు జిల్లా అధికార యంత్రాంగానికి, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలను కోరినట్టు సమాచారం. పోలవరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి జనరల్ అయ్యేలా కొందరు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఏఎంసీ ఛైర్మన్ పదవిఓసికి మారితే

తరువాయి 2లో..

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియకు సహకరించిన
# అధికారులు,సిబ్బందికి అభినందనలు..





**ఏలూరు,మేజర్‌న్యూస్:** తూర్పు,పశ్చిమగోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ అత్యంత నైపుణ్య పద్ధతిలో శాంతియుతంగా, విజయ వంతంగా పూర్తి చేశామని, దీనికి సహకరించిన అందరికి అభినందనలనిఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికలు విజయవంతంగా పూర్తిచేయడంలో అధికా రులు, సిబ్బంది అందరూ టీమ్‌స్పిరిట్‌తో అద్భుతంగా పని చేశారన్నారు.ఈఎన్నికల నిర్వహణ లో ఓటర్ల జాబితామొదలుకొని కౌంటింగ్ ముగిసేవరకు సంబం ధిత అధికారులందరి సమీష్ట కృషితోనే ఎన్నికల ప్రక్రియ

తరువాయి 2లో..

## ఎస్సీ,బీసీ సబ్సిడీ రుణాలకు
# లబ్ధిదారులను ఎంపిక చేయాలి





**భీమవరం,మేజర్‌న్యూస్:** ఎస్సీ,బీసీ కార్పొరేషన్ల ద్వారా వివిధ సబ్సిడీ రుణాల మంజూరుకు లబ్ధిదారులను ఎంపిక చేసిజాబితాలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారుల ను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరము నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆయా కార్పొరేషన్ల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

తరువాయి 2లో..

# శ్రీ శ్రీ జగదంబ తల్లి వార్షికోత్సవాన్ని విజయవంతం చేద్దాం

– జనసేన జిల్లా అధికార ప్రతినిధి..గడ్డమణుగు రవికుమార్ పిలుపు



జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్: జీలుగుమిల్లిలో వేంచేసియున్న శ్రీ శ్రీ జగదాంబ అమ్మవారి వార్షికోత్సవ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించి విజయవంతం చేయాలని జనసేన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆలయ కమిటీ చైర్మన్ చిర్రి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ పోలీస్ పారిశుధ్య సిబ్బందితో కలిసి సమీక్ష సమావేశం రవికుమార్ ఇంటి వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో శ్రీ శ్రీ జగదాంబ అమ్మవారి ఉత్సవాలు ఈనెల 6వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఉత్సవాలు విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పోలీస్ అధికారులు గ్రామపంచాయతీ అధికారులు వైద్యారోగ్య శాఖ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు అందరు సహకారంతో అమ్మవారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీ శ్రీ జగదాంబ అమ్మవారి ఉత్సవాలకు పరిసర ప్రాంతాల మండల ప్రజలు తెలంగాణ రాష్ట్రం నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో రానున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్క భక్తుడికి అన్ని సౌకర్యాలు కల్పిస్తూ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకునేందుకు అవకాశం కల్పించనున్నట్లు రవికుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి వి రావు, ఎస్ ఐ నవీన్ కుమార్, ఉత్సవ కమిటీ సభ్యులు రాధాకృష్ణ, మధు, బొలగాని అఖిల్, నేలటూరు సత్యం (సత్యం మాస్టర్), కక్కిరాల మురళి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ కార్యక్రమానికి డి.ఎస్.పికి ఆహ్వానం



నరసాపురం,మేజర్‌న్యూస్: నరసాపురం రాయల్ మహిళా క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన నిర్వహించేమహిళా దినోత్సవ కార్యక్రమంనకు హాజరు కావలసిందిగా డీఎస్పీ శ్రీ వేదకు ఆహ్వానం అందించారు. మంగళవారం ఆమె కార్యాలయంలో రాయల్ క్లబ్ ప్రతి నిధులు కలిశారు. ఈ కార్యక్రమంలో రాయల్ నేషనల్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ రావు, నేషనల్ సెక్రెటరీ ఆర్‌వి సుబ్బారావు,నరసాపురం రాయల్ మహిళా క్లబ్ అధ్యక్షురాలు వలవల సావిత్రి ,సభ్యులు వలవల రవీంద్రనాథ్ ఠాగూర్, పోలిశెట్టి నళిని, సంధ్య, క్లబ్ సెక్రటరీ పోలిశెట్టి గణేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబర్ మన్నార్ స్వామి ఆలయంలో గాలిగోపురం నిర్మాణం



నర్సాపురం, మేజర్ న్యూస్ : చారిత్రక నేపథ్యం కలిగిన శ్రీ ఆది కేశవ ఎంబర్ మన్నారు స్వామి ఆలయంలో నూతనముగా గాలిగోపురం నిర్మాణానికి అనుమతి కోరారు.ఈ నిర్మాణం చేపట్టేందుకు త్రిదండి శ్రీరామనారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామివారి మంగళ శాసనములు శ్రీనివాసాచార్యులు ముందుకు వచ్చారు. మంగళవారం ఆలయ ఈవో ఆర్ వి ఎస్ ఎస్ రామచంద్ర కుమార్, వంశపారంపర్య ధర్మకర్త పుప్పాల వెంకట కృష్ణారావులకు అనుమతికోరుతూ లేక అంద జేశారు. ఈకార్యక్రమంలో కే వెంకటాచార్యులు, పెద్దింటి రామ్మోహన్ ఆచార్యులు, పుప్పాల ఆదినారాయణ,ఆలయ సిబ్బంది తంగేళ్ల వెంకటేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రాజశేఖర్‌కి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే చిర్రి



జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్: ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల కూటమి ఎమ్మెల్సీగా పేరాబత్తుల రాజశేఖర్ అత్యధిక మెజార్టీతో గెలవడం సంతోషకరమని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అన్నారు. మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొంటూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పట్టభద్రులంతా విజయాన్ని అందించారని కొనియాడారు. ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖర్ పార్టీ పట్ల విధేయత, ప్రజా సమస్యల పట్ల అవగాహన ఉండటంతో కూటమి ప్రభుత్వం ఆయనను పోటీలో నిలబెట్టడం జరిగిందని తెలిపారు. తెలుగుదేశం, జనసేన ,బిజెపి పార్టీల నాయకుల సమన్వయంతో విజయం సాధించినట్లు తెలిపారు.

పేరా బత్తుల రాజశేఖర్ విజయం సాధిస్తారని ముందుగానే ఊహించామని తెలిపారు. ఎమ్మెల్సీగా పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి కృషిచేసిన నియోజకవర్గంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, పట్టబద్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్సీ,బీసీ సబ్సిడీ రుణాలకు లబ్ధిదారులను ఎంపిక చేయాలి

మొదటిపేజీ తరువాయి

మాట్లాడుతూ ఎస్సీ,బీసీ కార్పొరేషన్ల ద్వారా లబ్ధిదారులను గుర్తించి నియోజకవర్గాల వారీగా జాబితాలను సిద్ధం చేయాలన్నారు. రుణాలు అన్ని మార్చి31లోపు గ్రౌండింగ్ అయ్యేందుకు చర్యలు తీసుకోవాల న్నారు.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీ వర్గాల మహిళలకు ఉన్నతి పథకం కింద బ్యాంకు కన్సెంట్ లేకుండా 120యూనిట్లు మంజూరుకు రూ.3.60 కోట్లు, వీటితో పాసింజర్ ఆటోలను కొనుగోలు చేయవచ్చు అన్నారు. ఎస్సీ జనరల్ కేటగిరీలో 714 యూనిట్లు కొనుగోలుకు రూ.24.39 కోట్లు మంజూరు చేయగా, సరుకులు రవాణా వాహనాలు కొనుగోలుకు ఒక్కొక్క యూనిట్‌కు రూ.3లక్షల వరకు మంజూరు చేయవచ్చని, టైప్–1 కేటగిరిలో 50% సబ్సిడీ, టైప్ -2 కేటగిరిలో 40 శాతం సబ్సిడీ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు యూనిట్లు నెలకొల్పేందుకు 60 శాతం సబ్సిడీ, ఐ ఎస్ బి యూనిట్లకు టైప్-160శాతం, టైపు–2కు 40శాతం సబ్సిడీ, వ్యవసాయ పరికరాలు కొనుగోలుకు 50 శాతం సబ్సిడీ పై రుణాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా బీసీ వర్గాలకు స్వయం ఉపాధి సోపానం క్రింద 1,901 యూనిట్లను నెలకొల్పేందుకు రూపాయలు రూ.36.50 కోట్లు మంజూరు చేయగా, రూ.2 లక్షల రుణానికి రూ.75 వేలు లేదా 50 శాతం సబ్సిడీ ఏది తక్కువ అయితే అది, రూ.3 లక్షల రుణాలకు రూ.1.25 లక్షలు లేదా 50 శాతం సబ్సిడీ ఏది తక్కువ అయితే అది, రూ.5 లక్షల రుణాలకు రూ.2 లక్షలు లేదా 50% సబ్సిడీ తో రుణాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. 39 జనరిక్ మెడికల్ షాపులు నెలకొల్పేందుకు రూ.3.12 కోట్లు మంజూరు చేయగా, ఒక్కొక్క యూనిట్ కు 50 శాతం సబ్సిడీని అందజేయడం జరుగుతుందన్నారు. ఈ డబ్ల్యు ఎస్ వర్గాలకు స్వయం ఉపాధి సోపానం కింద 215 యూనిట్లు నెలకొల్పేందుకు రూ.4.30 కోట్లు మంజూరు చేయగా, ప్రతి యూనిట్ కు 50 శాతం సబ్సిడీ అందించడం జరుగుతుందన్నారు. అలాగే 35 జనరిక్ మెడికల్ షాపులు నెలకొల్పేందుకు రూ.2.28 కోట్లు మంజూరు చేయగా, ఒక్కొక్క యూనిట్‌కు 50 శాతం సబ్సిడీని అందజేయడం జరుగుతుందన్నారు.కాపు కార్పొరేషన్ ద్వారాచంద్రన్నసోపానం క్రింద 694 యూనిట్లు నెలకొల్పేందుకు రూ.23.31 కోట్లు అంజూరుచేయగా, ఒక్కొక్క యూనిట్‌కు 50 శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు 10 యూనిట్లు నెలకొల్పేందుకు రూ.25 కోట్లు మంజూరు కాగా, వీటిని మూడు నుండి ఐదు మంది సభ్యులు కలిగిన గ్రూపులకు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఒక్కొక్క యూనిట్ కు రూ.25 లక్షలు మంజూరు చేయడం జరుగుతుందని, దీనిలో 40 శాతం సబ్సిడీ, 40 శాతం టర్మ్ లోన్, 20 శాతం లబ్ధిదారుడు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. రుణాల మంజూరుకు దరఖాస్తులను ఆన్లైన్‌లో సమర్పించాల్సి ఉంటుందని, త్వరలో వెబ్సైట్ ఓపెన్ అవుతుందని, “ apobmms “ వెబ్ సైట్ నందు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. లబ్ధిదారులను ఎంపిక పూర్తి చేసిన అనంతరం బ్యాంకులకు సమర్పించిన లబ్ధిదారుల జాబితా ఆధారంగా బ్యాంకర్లు పరిశీలన చేసి నూరు శాతం రుణాలు గ్రౌండింగ్ అయ్యేలా సహకరించాలని సూచించారు. ఎస్సీ, బిసి కార్పొరేషన్ రుణాల మంజూరు నిధులలో సుమారు 40 నుండి 60 శాతం నిధులను సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందజేసేందుకు కేటాయించి, లబ్ధిదారులను గుర్తించి రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎన్.పుష్పలత, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జయప్రకాష్, డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.కె.మురళీకృష్ణ, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డి.పుష్ప రాణి, ఎల్‌డిఎం ఎ.నాగేంద్ర ప్రసాద్, డివైఆర్‌హెచ్ ఎం.వెంకన్న బాబు, అగ్రికల్చర్ ఏవో టెక్నికల్ రమేష్ నాయుడు, బ్యాంకర్స్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలో కూటమి అభ్యర్థి 'రాజశేఖరం' ఘన విజయం

మొదటిపేజీ తరువాయి

4వ రౌండ్‌లో2,484, 5వరౌండ్‌లో 2,208,6వ రౌండ్‌లో 1,741,ఏడవ రౌండ్‌లో 2,106,8వ రౌండ్‌లో 1,319 మొత్తం 16,183 ఓట్లు లభించారు. **ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులకు పోలైన ఓట్ల వివరాలు**పేరాబత్తుల రాజశేఖరం 1,24.702, కాట్రు నాగబాబు 565షేక్ హుస్సేన్ 394,కట్టా వేణుగోపాల కృష్ణ(వేగోకట్టా),1,017కాంద్రేగుల నరసింహం 364,కాళ్ళూరి కృష్ణమోహన్ 190,కుక్కల గోవిందరాజు 269,కునుకు హేమకుమారి 956కైల లావణ్య 365,గౌతం బాబు కొల్లు317, చిక్కాల దుర్గారావు,665, తాళ్లూరి రమేష్,201,దత్తాత్రేయ నోరి,567దిడ్ల వీర రాఘవులు(డి.వి. రాఘవులు),47,241, దొరబాబు యాళ్ల, 303, నీతిపూడి సత్యనారాయణ,161, పినిపే నాగభూషణ వర్మ 68,పిప్పళ్ళ సుప్రజ 479,పేపకాయల రాజేంద్ర(శుభ)199,బొడ్డు శ్రీనివాసరావు 152, బొమ్మన బోయిన వి.ఎస్.ఆర్. మూర్తి119, బొమ్మిడి సన్నీరాజ్398 ,బండారు రామ మోహన్ రావు 709,భీమేశ్వరరావు చిక్క 254,మాకి దేవీప్రసాద్ ,146,మెర్ల శాస్త్రులు 103,మోకన అంబేద్కర్129,రాజాపూడి 95, జి.టి. రామారావు 39,రేవులగడ్డ ముఖేష్‌బాబు96, వానపల్లి శివగణేష్772,శ్రీనివాస్ విష్ణువర్ధుల 190,యం.శ్రీనివాసరావు(యం.ఎస్.ఆర్)41,జి.వి.సుందర్ 16,183, హాసన్ షరీఫ్‌లకు 759 ఓట్లు పోలయ్యాయి.

## ఫలించిన మంత్రి రామానాయుడు కృషి

మొదటిపేజీ తరువాయి

అప్పగించారు. ఆ క్షణం నుంచి రాజశేఖర్ గెలుపుసునాయసమే అంటూ మెజార్టీ కోసం కూటమి నాయ కులంతా. సమన్వా యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పోలింగ్ చివరిక్షణం వరకు విజయానికి తనదైన శైలిలో పావులు కదిపారు. గెలుపుకోసంఉభయగోదావరిజిల్లాల్లో విస్తృతంగా పర్యటించారు.

ఆయా మంత్రులతోపాటు కూటమి ఎమ్మెల్యేలు, నాయకులు, పార్టీ శ్రేణులను సమన్వయపరిచి సమావేశాలు, వాట్సాప్ కాల్స్ ద్వారా ఎప్పటికప్పుడు మాట్లాడుతూ బూత్ స్థాయి నుంచి వన్ సైడ్ ఓటింగ్ జరిగేలా దిశా దశ నిర్దేశించారు. రాష్ట్రంలో మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల మేలు కలయిక రాష్ట్రానికి అవసరం అంటూ గతఎనిమిది నెలల్లో కూటమీ ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపట్టిన అభివృద్ధి సంక్షేమాన్ని పట్టభద్రులకు వివరించడంలో సఫలీకృతుల య్యారు.ఇంటింటిప్రచారంలో పట్టభద్రులను కలిసి ఓట్లు అభ్యర్థించడమే కాకుండా పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేసే విధంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటూసూచనలుసలహాలు ఇచ్చారు.

## పోలవరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి ఓసికి దక్కుతుందా?

మొదటిపేజీ తరువాయి

దానిని చేపట్టేందుకు టీ.నర్సాపురం మండలం నుంచినల్లూరి వెంకట చలపతిరావు, అడపా నాగరాజు అనే నేతల పేర్లు బహిరంగనే వినిపిస్తున్నాయి. ఇంకను టీ నర్సాపురం మండలం నుంచి కొన్ని పేర్లతో పాటు కొయ్యలగూడెం , బుట్టాయిగూడెం, మండలాల నుంచి మరి కొంతమంది పేర్లను పరిశీలిస్తున్నట్లు అధికార వర్గాల సమాచారం.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియకు సహకరించిన అధికారులు,సిబ్బందికి అభినందనలు..

మొదటిపేజీ తరువాయి

విజయవంతమైందన్నారు. ఉద్యోగులు ఎన్నికలవిధుల్లో పాల్గొని తమ వంతు పాత్ర పోషించారన్నారు.ఎన్నికల నిర్వహణలో పట్టభద్రుల నియోజవర్గపరిధిలోని 6 జిల్లాల యంత్రాంగం అందించిన సహకారం అభినందనీయమన్నారు. అదే విధంగా పోలీస్ యంత్రాంగం అవిరళకృషి చేసిందని, ఈసందర్భంగా పోలీస్ యంత్రాంగానికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో సహకరించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.

# నిరంతరాయంగా ఓట్ల లెక్కింపును పర్యవేక్షించిన కలెక్టర్





### పోటీలో 35 మంది అభ్యర్థులు..జంబో బ్యాలెట్ పేపర్
### అనుకున్న సమయంకంటే ముందుగానే
### ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల ప్రక్రియ

**ఏలూరు, మేజర్‌న్యూస్ :** మార్చ్,ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నీ తానై సమర్ధవంతంగా నడిపించారు. ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు కార్యక్రమం ఏలూరులోని సర్. సి.ఆర్.రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఉదయం 8 గంటల నుండి ప్రారంభమై, మంగళవారం మధ్యాహ్నం వరకు జరిగింది.బ్యాలెట్ పత్రాల ద్వారా ఎన్నికలు నిర్వహించడంతో బ్యాలెట్ పత్రాలతో ప్రాధాన్యతా ఓట్ల లెక్కింపు అత్యంత క్లిష్టమైనది. పోటీలో 35 మంది అభ్యర్థులు, అంత మంది పేర్లతో కూడిన 'జంబో ' బ్యాలెట్ పేపర్. ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రారంభం నుండి జిల్లా కలెక్టర్ కౌంటింగ్ సిబ్బందితో ఎక్కడా ఏ పొరపాటు జరగకుండా ఓట్ల లెక్కింపును సునిశితంగా పర్యవేక్షించారు. సోమవారం ఉదయం 6 గంటల నుండి కౌంటింగ్ సిబ్బందిని సమాయత్త పరచడం... స్ట్రాంగ్ రూంల నుండి బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ హాలులోకి సిబ్బంది తీసుకువచ్చిన తరువాత ఏ టేబుల్ కు కేటాయించిన పోలింగ్ స్టేషన్ కు సంబందించిన బ్యాలెట్ బాక్స్ అదే టేబుల్ కి వెళ్ళింది, లేనిదీ అని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. బ్యాలెట్ బాక్సులలో బ్యాలెట్ పత్రాలను లెక్కింపు, డ్రం లో వేయడం... వారిలో చెల్లినవి, చెల్లని ఓట్లను వేరుచేసే కార్యక్రమం, చెల్లిన, చెల్లని ఓట్లను ఏజెంట్లు చూపి, వాటిని లెక్కింపు బాక్సులలో వేసి, ప్రాధాన్యతా ఓట్లను లెక్కించేవరకు అన్ని అంశాలలో ప్రతీ పనిని జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించి, అన్నీ తానై నడిపించారు. ఓట్ల లెక్కింపు కార్యక్రమం ఎక్కువ సమయం పడుతుందని ఊహించినప్పటికీ, జిల్లా కలెక్టర్ చొరవ, అలుపెరుగని పర్యవేక్షణతో ఊహించిన సమయం కంటే ముందుగానే ఓట్ల లెక్కింపు కార్యక్రమం ముగిసింది. వీరికి తోడుగా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి,డి ఆర్ ఓ వి.విశ్వేశ్వర రావు ఎన్నికల నిర్వహణలో సజావుగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణలో సమర్థవంతంగా కర్తవ్య బాధ్యత నిర్వహించారు.

అంతే కాకుండా ఎన్నికల మీడియా సెంటర్ లో పాత్రికేయులకు సరైన సదుపాయాలు ఉన్నాయి లేదా అని మీడియా సెల్ సందర్శించి సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు ఇచ్చారు.

## ఎమ్మెల్సీగా రాజశేఖరం ఘన విజయం పట్ల హర్షం



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం 1,24,702 ఓట్లు సాధించి విజయం సాధించడం పట్ల టీడీపీ సీనియర్ నాయకులు పరిమి సత్తిపండు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన ప్రకటన విడుదల చేశారు.ముందుగా తమ విలువైన ఓటును వినియోగించుకున్న గ్రాడ్యుయేట్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖరం గెలుపునకు ఎంపీ పుట్టా మహేష్ , ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ ,జిల్లా టిడిపి అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు విశేష కృషి చేశారన్నారు.టీడీపీ, జనసేన,బీజేపీ నాయకులు,కార్యకర్తలు, బూత్ ఏజెంట్ లు,ఇన్చార్జిలు కృషి మరువలేనిదని అన్నారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిరుద్యోగులకు ఊరటగా ఈ నెలలోనే మెగా డిఎస్సీ ప్రకటిస్తానని ప్రకటించడం పట్ల అభినందనీయం అన్నారు. కూటమి అభ్యర్థి రాజశేఖరం 77 వేల 461 ఓట్ల తేడాతో విజయం సాధించడానికి సహకరించిన గ్రాడ్యుయేట్లకు,కూటమి నాయకులకు సత్తిపండు కృతజ్ఞతలు తెలిపారు.

### అప్పనవీడు హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం



**పెదపాడు,మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అప్పన వీడు హైస్కూల్ నందు హనుమాన్ జంక్షన్ రేకి హొటల్ యజమాని చింతల కోటేశ్వరరావు పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు వచ్చేవరకు ప్రతిరోజు అల్పాహారం అందజేస్తామని తెలిపారు మంగళవారం నాడు హైస్కూల్లోని 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు అల్పాహారం ఇడ్లీ అందించడం జరిగింది . దాతల ప్రోత్సాహాన్ని అందుకుని బాగా చదువుకుని మంచి మార్కులు పొందాలని ప్రధానోపాధ్యాయని తోట పుష్పావతి విద్యార్థులకు సూచించారు అల్పాహారం ఇడ్లీ అందించిన కోటేశ్వరరావును ఎస్ఎంసి చైర్మన్ మాగంటి లక్ష్మీ దుర్గ, మారిపోయిన కోటేశ్వరరావు, తల్లిదండ్రులు అభినందించారు.

# విద్యుత్ రంగంలో ఫ్రంట్ లైన్ కార్మికులు లైన్మెన్‌లు



**ఏలూరు, మేజర్‌న్యూస్ :** విద్యుత్ రంగంలోని ఫ్రంట్‌లైన్ కార్మికులు లైన్ మెన్ లని, వారి సంక్షేమం కోసం ప్రతీ ఏటా మార్చి ,4వ తేదీన "లైన్ మెన్ దివస్" కార్యక్రమంగా నిర్వహిస్తామని పర్యవేక్షక ఇంజనీర్ పి.సాల్మన్ రాజు చెప్పారు.ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ, ఏలూరు సర్కిల్ నందు "లైన్ మెన్ దివస్" కార్యక్రమాన్ని పర్యవేక్షక ఇంజనీర్ పి.సాల్మన్ రాజు అధ్యక్షతన ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా పర్యవేక్షక ఇంజనీర్ పి.సాల్మన్ రాజు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మార్చి 4వ తేదీన దేశవ్యాప్తంగా విద్యుత్ పంపిణీకి వెన్నెముకగా నిలిచే లైన్‌మెన్, గ్రౌండ్ మెయింటెనెన్స్ సిబ్బంది, అవిశ్రాంత అంకితభావం, సేవలను గుర్తించడానికి ఈదినోత్సవాన్ని జరుపుకుంటున్నారని,దేశాన్ని ఉజ్వల భవిష్యత్తును శక్తివంతం చేయడంలో లైన్‌మన్ దివస్ వారి అమూల్యమైన పాత్రకు నిదర్శనమని అన్నారు. విద్యుత్ సరఫరాను త్వరగా పునరుద్ధరించడం, విద్యుత్ లైన్ల మరమ్మత్తు, నిర్వహణ, డిస్‌కనెక్ట్ చేయబడిన వైర్లు, విద్యుత్ వైఫల్యాలు, విద్యుత్తు అంతరాయం ఏర్పడినప్పుడు, విద్యుత్తును పునరుద్ధరించడానికి ప్రతికూల వాతావరణ పరిస్థితులలో సైతం లైన్‌మెన్‌లు అవిశ్రాంతంగా పని చేస్తారు. విద్యుత్ రంగంలోని ఫ్రంట్‌లైన్ కార్మికులకు ఈ కార్యక్రమం గొప్ప మనోధైర్యాన్ని పెంచుతుందని తెలియజేశారు.మన దేశ విద్యుత్ మౌలిక సదుపాయాలు సజావుగా పనిచేయడానికి అవిశ్రాంతంగా పనిచేసే ఈ ఫ్రంట్‌లైన్ హీరోల అంకితభావం వారి సేవపట్ల అచంచలమైన నిబద్ధత భారతదేశం ఉజ్వల భవిష్యత్తు వైపు ప్రయాణాన్ని శక్తివంతం చేయడంలో వారి అమూల్యమైన పాత్రకు లైన్‌మన్ దివస్ నిదర్శనంగా మారుతుందని తెలిపారు.

విద్యుత్ పంపిణీకి వారి అమూల్యమైన కృషికి, అత్యుత్తమ ప్రతిభా పాటవాలను, సేవలను ప్రదర్శించిన ఏలూరు జిల్లాకు చెందిన 14మంది లైన్ మెన్ లను ఎంపిక చేసి వారిని సత్కరించారు. ఈకార్యక్రమంలో ఈ.ఈ.ఆపరేషన్, ఏలూరు కె.ఎం.అంబేద్కర్,ఈ.ఈ.ఆపరేషన్, జంగారెడ్డిగూడెం పి.అహ్మద్ ఖాన్ ,ఈఈ టెక్నికల్ పి.రాధా కృష్ణ ,ఈఈ కన్స్ట్రక్షన్ టి.శశిధర్,ఈఈ ఎం.ఆర్.టి.కె.శ్రీనివాసరావు, ఇతరవిద్యుత్ అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

## విద్యార్థిని సాయి పల్లవికి జాతీయస్థాయి అవార్డు



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** ముదినేపల్లి ఇండోసాక్సన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలకు చెందిన మూడవ తరగతి విద్యార్థిని కాగిత సాయి పల్లవి స్పెల్ బి పోటీల్లో జాతీయస్థాయి అవార్డును అందుకుంది. హైదరాబాదులో విశ్వంఎడ్యుటెక్ నిర్వహించిన జాతీయస్థాయి స్పెల్ బి పోటీలో ముదినేపల్లి మండలం వడాలి గ్రామానికి చెందిన కాగిత సుబ్రహ్మణ్యేశ్వరరావు,కుసుమల కుమార్తె కాగిత సాయి పల్లవి ప్రతిభను కనబరిచి రైజింగ్ స్టార్ కైవసం చేసుకుంది.పాఠశాల,జిల్లా,రాష్ట్రస్థాయిలో టాపరుగా నిలిచి జాతీయస్థాయి పోటీలో నిలిచి వివిధ రాష్ట్రాల విద్యార్థులతో పోటీపడి అవార్డును పొందింది. ఈమెను పాఠశాల ప్రిన్సిపాల్ సాలీజార్జ్,పాఠశాల సిబ్బంది అభినందించారు.

## 63 మంది ద్విచక్ర వాహనదారులపై కేసులు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు పట్టణములోని వివిధ ప్రాంతాల్లో మంగళవారం ద్విచక్ర వాహనాలపై వాహన తనిఖీ అధికారులు 63 కేసులు నమోదు చేసినట్లు ఉప రవాణా కమిషనరు షేక్ కరీమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో హెల్మెట్ ధరించని, ట్రిపుల్ డ్రైవింగ్,డ్రైవింగ్ లైసెన్స్ లేని, వాహన భీమా కలిగిలేని ద్విచక్ర వాహనాలపై కేసులు నమోదయ్యాయన్నారు.ఈ తనిఖీల్లో అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు వి.ఎల్. కళ్యాణి, పి.నరేంద్ర బాబు, డి.ప్రజ్ఞ పాల్గొన్నారు.ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ప్రతి, ద్విచక్ర వాహనదారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయవద్దని కరీమ్ ద్విచక్ర వాహనదారులను కోరారు.

## ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రం



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** ఆశా వర్కర్ల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఈనెల 6వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా విజయవాడలో మహాధర్నా నిర్వహిస్తున్నామని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం త్రిమూర్తులు అన్నారు. మంగళవారం స్థానిక 3వ వార్డులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే సందర్భంగా డాక్టర్ మోహన్ లక్ష్మీ ప్రసన్న కు సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా త్రిమూర్తులు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలపై వ్రాతపూర్వకమైన మినిట్స్ ఇచ్చారు అన్నారు. వాటన్నిటిని వెంటనే అమలు చేస్తామని హామీ ఇచ్చారు అన్నారు. ఆశా వర్కర్లు నూతన ప్రభుత్వంతో అధికారులతో పలు దఫాలుగా వినతి పత్రాలు అందజేసిన గాని మినిట్స్ ఆధారంగా జీవోలు అమలు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్స్ కనీస వేతన అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ జీవో వెంటనే అమలు చేయాలని ఆరు లక్షల రూపాయల గ్రూప్ ఇన్సూరెన్స్ ను వెంటనే ఇవ్వాలని 62 సంవత్సరాల వయోపరిమితి జీవోను వెంటనే ఇవ్వాలని వేతనంతో కూడిన మెటర్నరీ లీవ్స్ జీవో ఇవ్వాలని తదితర సమస్యల పరిష్కారం కోసం మహా ధర్నా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఆశా వర్కర్లు ఎస్ లక్ష్మి, ఎస్ అమరావతి, ఎస్ కమల,ఎం సువర్ణ, డిరాజేశ్వరి, బి ఝాన్సీ, ఎం దేవి, సుబ్బలక్ష్మి, ఐ పెద్ది లక్ష్మిల తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మారినా ఆక్వా రైతులకు జరగని న్యాయం

పాలకొల్లు, మేజర్‌న్యూస్: ప్ర భుత్వం మారిన ఆక్వా రైతులకు ప్రాసెసింగ్ ప్లాంట్లు, సీడ్ ప్లాంట్ల ద్వారా న్యాయం జరగడం లేదని, ప్రభుత్వం రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకోకపోతే ఆందోళన బాట పడతామని జై భారత్ క్షీరరామ ఆక్వా రైతు సంఘం హెచ్చరించింది. పాలకొల్లు సంఘ కార్యాలయంలో సంఘ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు సోమవారం మీడియాతో మాట్లాడారు. గతంలో ఎన్నడు లేని విధంగా గత వారం రోజులుగా రొయ్యల ధరలు తగ్గించి కొంటుంన్నారని కనీసం రూ . 250 లేనిదే రైతులు తీవ్ర నష్టాలతో ఉంటారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కొందరు రైతు సంఘం నేతలతో ఎంపెడా చైర్మన్ సమావేశం అయ్యారని, అయితే పగో జిల్లాలో 3 వేల మంది రైతులతో ఉన్న తమ సంఘాన్ని సంప్రదించలేదని చెప్పారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో ఆక్వా ఉత్పత్తి 4 లక్షల టన్నుల నుంచి 9 లక్షల టన్నులకు పెంచాలని కోరారని చెప్పారు. అయితే రైతులు గత కొన్నేళ్లుగా తీవ్ర నష్టాలతో ఉన్నారని తమ సంఘం కనీస మద్దతు ధర కోసం పోరాడుతుందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ప్రాసెసింగ్ ప్లాంట్లు, ఫీడ్, సీడ్ యజమానులతో సమావేశమై ధరలు పెంచడానికి చర్యలు తీసుకున్నారని అయితే అవి కొంతకాలమే కంటిచూపుగా ఉందని చెప్పారు. ఇటీవల ముడుసరకు ధర తగ్గిన ఫీడ్




ధర తగ్గించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వారంలో మరోసారి రైతులతో సమావేశమౌతామని రైతుల సూచన మేరకు అవసరం అయితే ప్లాంట్ల వద్ద ధర్నాలు, దీక్షలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ పరిస్థితుల్లో రైతులు ప్లాంట్ల వద్ద ధర్నాలు,దీక్షలు చేస్తామని హెచ్చరించారు.ఇంకా సమావేశంలో ఆక్వా రైతు నేతలు బోనంచినబాబు,పెన్మెత్స సత్య నారాయణ రాజు,నక్కా ఫణి,మేడిది జాన్ బాబు,సజ్జా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా ఎన్నికైన ఆలపాటికి బిజెపి నేతల అభినందనలు



**నూజివీడు, మేజర్ న్యూస్ :** కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఘన విజయం సాధించిన కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి నూజివీడు పట్టణ బిజెపి శుభాభినందనలు తెలిపింది. మంగళవారం బిజెపి నూజివీడు పట్టణ అధ్యక్షురాలు మల్లెపూడి నాగరాణి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా, మంత్రిగా విశేష అనుభవం కలిగిన సీనియర్ నాయకులు ఆలపాటి విజయం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. నియోజకవర్గ ప్రజలు ముఖ్యంగా పట్టభద్రులు ఎంతో విజ్ఞతతో తమ తీర్పునిచ్చారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి ప్రణాళికతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చేస్తున్న కృషికి ఎమ్మెల్సీ ఎన్నికలు ఒక రిఫరెండంగా భావించవచ్చని తెలిపారు.ఎమ్మెల్సీగా ఎన్నికైన ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను స్వయంగా కలిసి నూజివీడు పట్టణాభివృద్ధికి చేపట్టాల్సిన అంశాలను ఆయన దృష్టికి తీసుకువస్తామని తెలిపారు.నూజివీడు పట్టణంలో ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ విజయానికి అహర్నిశలు కృషి చేసిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి,బిజెపి, టీడీపీ, జనసేన శ్రేణులకు మల్లెపూడి నాగరాణి శుభాభినందనలు తెలిపారు.బిజెపి నాయకులు బోను అప్పారావు, వై. ఎస్. దొర్రై,ఎం. రాజశేఖర్,శివరాజు వసుంధరదేవి, మాటూరి రవికాంత్, మాటూరి ప్రసాద్,మాగంటి వాసు, దోసపాటి మల్లికార్జున జగదీష్, దద్దనాల రవికిశోర్ తదితరులు ఆలపాటి విజయం పట్ల తమ హర్షం వ్యక్తం చేశారు.

# ఆహార నియమాలు పాటిస్తే అనారోగ్యాలు దూరం



పాలకొల్లు,మేజర్‌న్యూస్: లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అడ్డాల ప్రతాప్ కుమార్ ఆధ్వర్యంలో ఆశా డే సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలని అలాగే మహిళలలను గౌరవించాలని. బాల్య వివాహాలను అరికట్టాలనితెలిపారు.

అలాగే ఆహార నియమాలు పాటిస్తూ ఆహారంతో పాటు చిరుధాన్యాలను కూడా తీసుకొనుట వలన శక్తివంతమైన ఆరోగ్యంగా తయారవుతారని ఊబకాయం నుండి రక్షింపబడతారని అలాగే బిపి షుగర్ వ్యాధులు అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం నవ్య జీవన్ ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు పీహెచ్ఎన్ పి ఎలిజిబెత్ ఐసిడిఎస్ సూపర్వైజర్లు పి.సత్యవేణి.ఎన్. మంగ. ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల విజేతలకు ఎంపీ పుట్టా మహేష్ అభినందనలు

**ఏలూరు, మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలల్లో కూటమి బలపరిచినఅభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం, ఉమ్మడి కృష్ణ – గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలల్లో కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘనవిజయం సాధించడం పట్ల ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీలుగా విజయం సాధించి చట్టసభలో అడుగుపెడుతున్న వీరభత్తుల రాజశేఖరం, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ లకు ఎంపీ మహేష్ కుమార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. సార్వత్రిక ఎన్నికల్లో కూటమికి మద్దతుగా నిలిచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మద్దతుగా నిలిచిన విద్యావంతులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా మరోసారి



పట్టం కట్టారని ఎంపీ మహేష్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 8 నెలల్లోనే చేపట్టిన అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజల మన్ననలు అందుకుంటుందనడానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించడమే నిదర్శనమని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు.

ఎమ్మెల్సీలుగా అఖండ విజయం సాధించిన పేరాబత్తుల రాజశేఖరం, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కూటమి ప్రభుత్వంలో భాగస్వాములుగా అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తారని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయానికి తీవ్రంగా శ్రమించిన కూటమి నాయకులు, కార్యకర్తలకు ఎంపీ మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# దివ్యాంగులకు వీల్ చైర్,ట్రైసైకిల్ పంపిణీ



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు మండలం పాలగూడెం గ్రావ ంలో మంచానికి పరిమితమైన నాగమణి అను చిన్నారికి,కాలు కోల్పోయిన పిట్టల రాజుకి బొప్పన రాదమ్మ ఆర్ధిక సహాయంతో 189,190వ వీల్ చైర్,ట్రై సైకిల్ అందించటం జరిగింది. మంగళవారం జరిగిన ఈకార్యక్రమంలో తేళ్లఅజయ్ కుమార్,తేళ్ల లక్ష్మి,రవణమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# పలు వార్డులలో కమిషనర్ పర్యటన



**నరసాపురం,మేజర్‌న్యూస్** :మున్సిపల్ కమీషనర్ యమ్ అంజయ్య, శానిటరీ సిబ్బంది, సచివాలయ సిబ్బందితో కలిసి పలు వార్డులలో డ్రైనేజీ వ్యవస్థ పూడికతీయుట పనులు, ఇంటింటికి చెత్త సేకరణకు సంబంధించిన పనులను పరిశీలించారు. మంగళవారం ఆయన పర్యటన సందర్భంగా సిబ్బంది ఇంటింటికివస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ఇతర ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పంజా సెంటర్ గోదావరి సమీప వీధులలో ఉన్న డ్రైనేజీలు పరిశుభ్రంగా ఉన్నాయి అన్నారు. మీ వార్డులలో ఏవైనా సమస్యలు ఉంటె తమ దృష్టికి తీసుకురావాలి కమిషనర్ ప్రజలకు తెలియజేశారు. సానిటరి ఇన్స్పెక్టర్ వేంద్ర ప్రసాద్ సానిటరి మేస్త్రి కిషోర్ నరేష్ సచివాలయ సిబంది పాల్గొన్నారు.

# వృద్ధురాలిపై దాడి, నగలు అపహరణ



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** జంగారెడ్డి గూడెంలో ఒంటరి వృద్ధురాలిపై ముగ్గురు ఆగ ంతకులు దాడిచేసి బంగారు నగలు అపహ రించారు.ఇల్లు అద్దెకు కావాలని అడుగుతున్నట్లు నటించి ముగ్గురు యువ కులు ఇంట్లోకి చొరబ డ్డారు. వృద్ధురాలపై దాడి చేసి మెడలో గొలుసు, చేతి గాజులు లాక్కొని పరార య్యారు.దాడి సమయంలో వృద్దురాలు ఫాతిమా ముని చేతికి గాయం అయ్యింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

## బ్రేక్స్ ఇండియా రెవియా యూ టీటీఓ ఆయిల్ ప్రారంభం

**భీమవరం, మేజర్ న్యూస్ :** ట్రాక్టర్ వెట్ బ్రేక్ సిస్టమ్స్ కోసం ప్రముఖ ఒరిజినల్ ఎక్విప్మెంట్ తయారీదారు (ఓఈయమ్) బ్రేక్స్ ఇండియా (టిఎస్ఎఫ్ గ్రూపులో భాగం) మంగళవారం రెవియా యుటిటిఓ (యూనివర్సల్ ట్రాక్టర్ ట్రాన్స్మిషన్ ఆయిల్) ప్రారంభించడంతో ట్రాక్టర్ ఆయిల్ మార్కెట్లోకి ప్రవేశించింది.ఈ వ్యూహాత్మక చర్య పెరుగుతున్న ట్రాక్టర్ విభాగంలో కంపెనీ స్థానాన్ని మరింత పటిష్టం చేస్తుంది, దాని రెవియా బ్రాండ్ పోర్ట్‌ఫోలియోను విస్తరిస్తుంది.రెవియా యూటీటీఓ అనేది ప్రసార వ్యవస్థలు, తడి బ్రేక్‌లు, హైడ్రాలిక్స్, ఆధునిక ట్రాక్టర్ల తుది డ్రైవ్‌ల లో ఉపయోగం కోసం అధిక-పనితీరు గల సార్వత్రిక కందెన. మృదువైన, శబ్దం లేని బ్రేక్ కార్యకలాపాలను అందించడానికి రూపొందించబడిందని బ్రేక్స్ ఇండియా ప్రతినిధి సుజిత్ నాయక్ వెల్లడించారు. రెవియా యూటీటీఓ ఏపీఐ జీఎల్4 ప్రమాణాలకు అనుగుణంగా ఉంటుందన్నారు. ఇది నాణ్యత, విశ్వసనీయతను నిర్ధారిస్తుందన్నారు. అదనంగా, సూత్రీకరణ తీవ్రమైన పరిస్థితులలో తుప్పు రక్షణ, స్థిరమైన పనితీరును అందిస్తుంది, ఇదిబ్రేక్‌లు, ప్రసార వ్యవస్థల దీర్ఘాయువుకు దోహదం చేస్తుందన్నారు. తడి బ్రేక్ సిస్టమ్స్ ప్రముఖ ఓఈయమ్ తయారీదారుగా, బ్రేక్స్ ఇండియా ట్రాక్టర్ ఆయిల్ విభాగంలో తన స్థానాన్ని బలోపేతం చేయడానికి బాగా స్థానం పొందిందిరెవియా యూటీటీఓ ప్రవేశపెట్టడంతో, ట్రాక్టర్ పరిశ్రమ యొక్క అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చగల అధిక-నాణ్యత, మన్నికైన ఉత్పత్తులను అందించే మా బ్రాండ్ వాగ్దానాన్ని మేము బలోపేతం చేస్తున్నామని అన్నారు.